ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రణస్థలం: కొచ్చెర్లలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

• ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేదల కళ్లల్లో సంక్షేమ కాంతులు కనిపిస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొచ్చెర్ల గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ సచివాలయం పరిధిలో లబ్ధిచేకూరిన సంక్షేమ పథకాల జాబితాను ప్రదర్శించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు, గ్రామ నాయకులు చుక్క రమణ, పట్నాన అప్పన్న రెడ్డి, మూగి సన్యాసి, వారాది నాగరాజు, లక్ష్మణ, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బడుగు, బలహీనవర్గాల అభివృద్ధిని ఆకాంక్షించే నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. పేద ప్రజలకి లాభం చేకూర్చాననని, తన పాలన నచ్చితేనే ఓటెయ్యండని ధైర్యంగా చెప్పగలిగిన నేత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డే అని స్పష్టం చేశారు. శ్రీకాకుళం నగరంలో రాయివీధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయుకులు సాధు వైకుంఠరావు, చౌదరి సతీష్, లాయర్ శ్యామ్, ఎండ రమేష్, కె.మోహన్, వానపల్లి రమేష్ పాల్గొన్నారు.



గార: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాయివీధిలో బోర్డు ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గార: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించగలిగామని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం వమరవల్లి సచివాలయం వద్ద ఎంపీపీ గొండు రఘురామ్ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ పథకాలను పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కుల, మత, ప్రాంతం అన్న భేదం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ రమణయ్య, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, సుగ్గు మధురెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, పీస శ్రీహరిరావు, కొయ్యాన నాగభూషణం, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రహదారి ప్రారంభం



గ్రావెల్ రోడ్డును ప్రారంభిస్తున్న అక్సిస్ క్లినికల్ పరిశ్రమ ప్రతినిధులు

రణస్థలం: మండలంలోని ఎన్‌జీఆర్‌పురం నుంచి అక్కయ్యపాలెం వరకు ప్రజలకు ఉపయోగపడేలా వేసిన గ్రావెల్ రోడ్డును శ్రేయాస్ ఇండస్ట్రీస్ జీఎం పి.గోపాలకృక్రిష్ణారెడ్డి, ఏపీటోరియా జీఎం కె.కమలాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ రోడ్డును శ్రేయాస్ ఇండస్ట్రీస్–అక్సిస్ క్లినికాల్స్ లిమిటెడ్ సహకారంతో సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా వేశామన్నారు. అక్సిస్ క్లినికాల్స్ లిమిటెడ్ యాజమాన్యం ప్రతినిధులు నిత్యానందరెడ్డి, శరత్ చంద్రరెడ్డి, నారువ, మెంటాడ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

గార: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరమవుతాయని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ గీతాశ్రీకాంత్ అన్నారు. గురువారం కళింగపట్నం కోకావారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోటరీ క్లబ్, బొల్లినేని మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల వ్యాధులు, సంరక్షణ చర్యలు, భోజన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందిర, కో ఆర్డినేటర్లు ఎంఎల్ఎన్ స్వామి, వి.రామ్మోహన్, మెడికల్ సిబ్బంది కృష్ణ, సింధు, ఆర్.చరణి, పి.గీతిక పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో రాణించాలి



పవన్ సాయిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: కరాటేలోని ప్రాచీన యుద్ధ విద్య పెన్‌కాట్ సిలాట్ పోటీల్లో మరింతగా రాణించి బంగారు పతకం సాధించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల జాతీయ స్థాయిలో కరాటేలో కాంస్యం పతకం సాధించిన మామిడి పవన్ సాయి (జే.ఆర్.పురం పంచాయతీ)ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్‌లో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, సర్పంచ్ బవిరి రమణ, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ టేకి బ్రహ్మాజీ, నాయకులు పిన్నింటి సత్యంనాయుడు, తల్లిదండ్రులు మామిడి జగదీష్, సుజాత పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరణ



ప్రవచనాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ సమత

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని రాజరాజేశ్వరీ మహా త్రిపుర సుందరి దేవీపీఠం, ఉపనిషన్మందిరం సంయుక్త నిర్వహణలో మూడు రోజుల పాటు జరగనున్న ప్రవచనాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య కె.సమత గురువారం ఆవిష్కరించారు. పీఠం నిర్వాహకులు పెంట వాశిష్టకార్తికేయ శర్మ ఆమెను కలిసి జగద్గురు ఆదిశంకరాచార్య స్తోత్ర వైభవంపై పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మచే ప్రవచనాలు జరుగుతాయని, సభకు హాజరుకావాలని కోరారు.

షిర్డీసాయికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న సాయినాథుడు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురంలో దర్బార్ షిరిడీసాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో బాబాకు మూడు హారతులు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిన్నారులను పనిలో పెట్టడం నేరం



తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

శ్రీకాకుళం పాతబస్టాండ్/శ్రీకాకుళం క్రైమ్ : చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం జిల్లా మానవ అక్రమరవాణా నిరోధక విభాగం పోలీసులు, లేబర్ డిపార్ట్‌మెంట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, బ్రెడ్స్ ఎన్జీవోలతో కలిసి బాల కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. పనిలో ఉన్న ఐదుగురు బాలబాలికలకు విముక్తి కల్పించారు. కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఎస్ఐ కేశవరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సర్కిల్ వన్ శైలేష్‌కుమార్, రెండో పట్టణ ఏఎస్ఐ శంకరరావు, బ్రెడ్స్ ఎన్జీవో గణపతిరావు, ఐసీపీఎస్ వర్కర్ గీత, డీసీపీయూ చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ మానిక పాల్గొన్నారు.

జీవితం విలువ తెలుసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతి విద్యార్థి జీవితం విలువ తెలుసుకోవాలని ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మంగళవారం రాత్రి విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవటం, అనంతరం బృందాలుగా విడిపోయి కొట్టుకునేందుకు సిద్ధం కావటం వంటి సంఘటనల నేపథ్యంలో ఎచ్చెర్ల పోలీసులు కల్పించుకుని, వర్సిటీ సెమినార్ హాల్లో గురువారం అవగాహన కల్పించారు.

వర్సిటీ అధికారుల సూచనల మేరకు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఎట వంటి కేసులు రిజిస్టర్ కాలేదు. విద్యా సంస్థ పరంగా ఘర్షణకు కారణమైన విద్యార్థులపై అంతర్గత చర్యలు తీసుకునేందుకు అధికారులు చర్చిస్తున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఘర్షణలకు, ర్యాగింగ్‌కు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. కనీసం ఆరు నెలల జైలు శిక్ష, కేసులు నమోదైతే విలువైన జీవితాన్ని కోల్పోతారన్నారు. వసతి గృహాలు, అకడమిక్ బ్లాక్, క్యాంపస్ ఆవరణల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, వసతి గృహాల్లో నిరంతర పర్యవేక్షణకు విద్యా సంస్థలు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రిన్సిపాళ్ల ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్, డాక్టర్ చింతాడ రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మోటార్ స్కూటర్ల పంపిణీ



త్రీవీలర్ స్కూటర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: మండలంలోని పైడిభీమవరం అరబిందో (ఏపీటోరియా) పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ముగ్గురు దివ్యాంగులకు త్రీవీలర్ మోటార్ స్కూటర్లను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం అరబిందో ఫార్మా ఫౌండేషన్ సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా సమకూర్చిన ఈ స్కూటర్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైడిభీమవరంలో ఉన్న మిగతా అన్నీ పరిశ్రమలు సీఎస్ఆర్ నిధులతో ఇలానే సహకారం అందజేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తున్న స్థానిక ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటోరియా హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ కమలాకర్ రెడ్డి, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి భక్తి సమ్మేళనం

టెక్కలి: మండల కేంద్రంలోని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్తరాంధ్ర రామకృష్ణ- వివేకానంద భావ ప్రచార పరిషత్ భక్త సమ్మేళ నం నిర్వహిస్తున్నట్లు స్థానిక రామకృష్ణ మిషన్ నిర్వాహక కార్యదర్శి బి.రామకృష్ణ, కన్వీనర్ ఎస్.విశ్వనాథం ఒక ప్రకటనలో తెలిపారు.

మూడు రోజుల పాటు యువజన సదస్సులు, ఆధ్యాత్మిక సంస్థాగత సమావేశాలు, మహిళా సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జీవన విధానాన్ని బోధించేదే మతం



ఐక్య క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తురామారావు, సమన్వయకర్త సాయిరాజ్ తదితరులు

ఇచ్ఛాపురం: జీవన విధానాన్ని బోధించేదే మతమని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఇచ్ఛాపురంలోని హాస్పిటల్ రోడ్డులో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఐక్యక్రిస్మస్ మహోత్సవం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రితో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, కరుణ, సాహసం, ప్రేమలను పంచిన యుగపురుషుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, వాక్యోపదేశకులు పాస్టర్ జాన్‌వెస్లీ, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పాస్టర్స్ టపీ జాషువా, ప్రత్తి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరి పంట నష్టం అంచనా వేయాలి

శ్రీకాకుళం: మిచాంగ్ తుఫాను వల్ల ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లాలోని పలు ముంపు ప్రాంతాలను గురువారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

• వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాశరావు, జిల్లా కమిటీ నాయకులు గొరకల బాలకృష్ణలు డిమాండ్ చేశారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

శివాలయంలో సహస్ర దీపారాధన



సహస్ర దీపాలంకరణ సేవ

శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో భక్తులు శివలింగాకారంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు.


లింగ వివక్షను రూపుమాపుదాం



ర్యాలీ నిర్వహిస్తున్న స్వయం శక్తి సంఘాల మహిళలు

వజ్రపుకొత్తూరు: సమాజంలో లింగవివక్షను రూపుమాపుదామని వెలుగు సీసీ ధనలక్ష్మీ అన్నారు. జెండర్ ఆధారిత హింసకువ్యతిరేకంగా గురువారం కొత్తపేటలో స్వయంశక్తి సంఘాల మహిళలు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలు నేరమని, చిన్నారులను విధిగా బడికి పంపించాలని, బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి.గురువులు, వెలుగు సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు ఫ్రీజర్లు వితరణ



రెండు ఫ్రీజర్లు అందజేస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుకు గురువారం రెండు ఫ్రీజర్లను దాతలు వితరణగా అందించారు. నగరానికి చెందిన త్రిపురాన ప్రభాకరరావు, స్వప్నల జ్ఞాపకార్థం త్రిపురాన రామకృష్ణారావు, నీలవేణి, ఇందిర సౌజన్యంతో చిక్కాల సుభాషిణి ప్రేరణతో రూ.1.50లక్షలు వ్యయంతో వీటిని కొనుగోలు చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, రెవెన్యూ సర్వీసుల అసోసియేషన్ అధ్యక్షుడు పి.రజనీకాంతరావు, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, సభ్యులు కె.శ్రీనివాసరావు, బి.చిన్మయరావు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు ఎం.కాశీప్రసాద్, ఆర్.సురేష్, బి.భాస్కరరావు, డి.చంద్రశేఖరరావు, పి.వి.శ్యామసుందర్, ఎస్.ఆంజనేయులు, దాత కుటుంబ సభ్యులు త్రిపురాన ఇందిర పాల్గొన్నారు.



గార: తూలుగు-కొర్లాం ప్రాంతంలో తడిచిన వరి పనలను పరిశీలిస్తున్న జేడీ శ్రీధర్

• వరి పంట పరిశీలన



లావేరు: బుడుమూరులో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ డీడీఏ త్రినాథస్వామి

మిచాంగ్ తుఫాన్ వల్ల కలిగే నష్టాలను ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం, శ్రీకాకుళం రూరల్, గార మండలాల్లో స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోత కోసి ఉన్న వరి పనలపై ఉప్పు ద్రావణంతో పిచికారీ చేయాలని రైతులకు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు సూచించారు. - సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం రూరల్: ఇప్పిలిలో నీటమునిగిన పంటలను పరిశీలిస్తున్న అధికారులు



ఎచ్చెర్ల క్యాంపస్: చినరావుపల్లిలో కూలిన పెంకుటిల్లును పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది



జి.సిగడాం: మెట్టవలసలో వరి ఓవులను పరిశీలిస్తున్న ఏఓ శారద



ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో వరి కోత కోసిన పొలాల్లో చేరిన వర్షంనీరు



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో వరి పనలపై ఉప్పుద్రావణాన్ని పిచికారీ చేస్తున్న రైతు



లావేరు: గుమడాంలో వరి ఓవులను ఆరబెడుతున్న రైతు

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన



చిలకపాలెంలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

• ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. చిలకపాలెంలో రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సచివాలయం కేంద్రంగా పాలన సాగుతుందన్నారు. ప్రతీ గ్రామంలోనూ సుమారు కోటి రూపాయలతో భవనాలు నిర్మించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం గ్రామస్థాయిలోనే అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ముద్దాడ శంకర్, జేసీఎస్ అధ్యక్షుడు మూగి శ్రీరాములు, సర్పంచ్ డొంక ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు రోజారాణి, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, బెండు రామారావు, డొంక వెంకటరమణ, చిలక సన్యాసప్పడు, వెంకునాయుడు పాల్గొన్నారు.

కులగణనకు సహకరించాలి

శ్రీకాకుళం రూరల్: కులగణనకు అందరూ సహకరించాలని తహశీల్దార్ ఎస్.వెంకటరావు పిలుపునిచ్చారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రామ్మోహన్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు, కులపెద్దలు సర్వేకు సహకరించాలన్నారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికీ కుల గణాంకాలకు సంబంధించి ఇప్పటి వరకు ఎవ్వరూ స్పందించలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుల గణాంకాల వివరాలను సేకరించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రకాశరావు, డీఎల్‌పీఓ గోపిబాల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.